నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 11, మే 2024 పేజీలు: 04



# కంచర్ల కృష్ణారెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించుకుందాం

## తెలంగాణకి బీఆర్ఎస్సే శ్రీరామరక్ష

- మరోసారి కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ కుటిల యత్నాలు
- తెలంగాణ వాణిని భారత పార్లమెంట్‌లో వినిపించే సత్తా ఉన్న నేత కంచర్ల కృష్ణారెడ్డి
- ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ సర్కార్
- బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ

2లో..



# కడియం కావ్యకే.. మా మద్దతు

## సీపీఎం, సీపీఐ నేతల స్పష్టీకరణ

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మే 10:**

**రాబోయే పార్లమెంటు** ఎన్నికలను పురస్కరించుకొని సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు శుక్రవారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆవరణలో సిపిఐ సిపిఎం పార్టీలు శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హాజరై మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో ఉన్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మారుస్తానన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కావలసిన విధివిధానాలతో సీఎం రేవంత్ రెడ్డికి త్వరలోనే వినతి పత్రాన్ని అందిస్తానని అన్నారు.

మిగతా 2లో..






# 50వేల మెజార్టీతో బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు ఖాయం

2లో..





# కడియం కావ్యకే మా మద్దతు: సిపిఐ, సిపిఎం




(మొదటిపేజీ తరువాయి..)

అంతేకాకుండా నియోజకవర్గానికి వెయ్యి ఇండ్లను అదనంగా కేటాయించేందుకు కృషి చేస్తానని అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తానన్న బిజెపికి ఓటు వేస్తే కొండ నాలుకకు మందు వేయమని పోతే ఉన్న నాలుక ఊడిపోయే చందంగా మన పరిస్థితి తయారవుతుందని, మనం మాట్లాడే హక్కును కోల్పోతామన్నారు. తెలంగాణపై ప్రజలపై జీఎస్టీ భారాన్ని మోపి ప్రజల నడ్డి విరుస్తున్నది బిజెపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లిన మహిళను ఉరికించి ఉరికించి కొట్టినా కూడా బిజెపి ప్రభుత్వానికి స్పందన లేదన్నారు. సిపిఐ సిపిఎం పార్టీలో పార్టీల నాయకులు కడియం కావ్య కు మద్దతు తెలిపినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్త పాత అనే తారతమ్య భేదం లేకుండా అందరం సమన్వయం చేసుకొని కడియం కావ్యను గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని కోరారు. అనంతరం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంటే వైద్యానికి నష్టం జరుగుతుందని అన్నారు. బిజెపి పార్టీని బలపరచడం అంటే మతోన్మాదాన్ని బలపరచడమే అవుతుందని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న నాటి నుండి 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధర 110 రూపాయలకు పెరిగిందని, నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోవడంతో బతకలేని పరిస్థితి లో ఉన్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ జిల్లా నాయకులు బొల్ల%శీ% అశోక్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు,ఎండి యాకూబ్, బందు మహేందర్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, గూడెల్లి ఎల్లయ్య, మాజీ సర్పంచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.








## కంచర్ల కృష్ణారెడ్డిని బంపర్ మెజారిటీతో

# గెలిపించుకుందాం

మిర్యాలగూడ, (నేటి ఫోకస్న్యూస్)-మే 10:

బి.ఆర్.ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా యువనేత, యన్.బి.అర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కంచర్ల కృష్ణారెడ్డిని బంపర్ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బి.ఆర్.ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని అభివర్ణించారు. ఝూటా మాటలతో, అమలుకు నోచుకోని హామీలను ప్రజలకు ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డదారిలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. మరోసారి అదే పంథాలో అమలుకు నోచుకోని హామీలతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని ఉవ్విళ్లూరుతోందని కాంగ్రెస్ హామీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. వీటిలో కొన్నింటితో ఒకట్రెండు అమలు చేసి అన్ని హామీలను అమలుచేసినట్టు రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి తగిన బుద్ధిచెప్పాలని ఓటర్లకు సూచించారు. మరోసారి కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ కుటిల యత్నాలు చేస్తోందని విమర్శించారు. తెలంగాణ వాణిని భారత పార్లమెంట్‌లో వినిపించే సత్తా ఉన్న కంచర్ల కృష్ణా రెడ్డిని బంపర్ మెజారిటీ తో గెలిపించుకోవాలని నల్లమోతు సిద్దార్థ పిలుపునిచ్చారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, రాష్ట్ర ప్రజలంతా కే.సీ.ఆర్ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ (8వ వార్డు), రెడ్డికాలనీ(20వ వార్డు), షాబునగర్ (45వ వార్డు), సుందర్ నగర్ (37వ వార్డు), నందిపహాడ్ క్యాంప్ (10వ వార్డు), చైతన్య నగర్, తాళ్లగడ్డ (1,2,3 వార్డులు), ముత్తి రెడ్డి కుంట (38వ వార్డు) లో నల్లమోతు సిద్దార్థ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట బి.ఆర్.ఎస్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారీ, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్లు, ఆయా వార్డుల ఇంచార్జీలు, బి.ఆర్.ఎస్ నాయకులు, వార్డు అధ్యక్ష - కార్యదర్శులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## 50వేల మెజార్టీతో బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి

# సుధీర్ కుమార్ గెలుపు ఖాయం

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మే 10

పార్లమెంట్ ఎన్నికల పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన పట్టణ కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల అన్నది కాలంలోనే మాజీ సీఎం కెసిఆర్ అమలు చేసిన నిరంతరంగా ఉంటున్న కరెంటు ఆంక్షలు కరెంటుగా

అంతరాయపు కరెంటుగా మారిందని అన్నారు. రైతులు గృహ వినియోగదారులు నిరంతరంగా కరెంటు రావడం లేదని పంట పొలాలు ఎండిపోతున్నావని ఆవేదన వ్యక్తం చేసిన విషయాలు మనం వింటున్నామని అన్నారు. మనం ఇచ్చిన కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్ల ఊసే వినపడటం లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి మన వైపు ఉన్న పేదింటి అసలు సిసలైన దళిత బిడ్డ మారేపల్లి సుధీర్ కుమార్ , తెలంగాణ ద్రోహులు, మోసగాళ్లు ఒకవైపు, ఉన్నారని అన్నారు. అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాయపర్తి తొర్రూరు పెద్దవంగర మండలాలలో నీళ్ల లేక ఇబ్బందులు పడుతుంటే గతంలో బాబ్లీ పోరాటం చేసి జైలుకు వెళ్లి ఇంటింటికి నీళ్లు వచ్చేలా కృషి చేశానని అన్నారు అంతేకాకుండా గ్రామాలలో బీటీ రోడ్లు, సిసి రోడ్లు వేసి మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చానని, తొర్రూరు పట్టణంలో మార్కెట్ యార్డ్ నిర్మించి, మిషన్ భగీరథ ద్వారా గ్రామాలు పట్టణాలకు త్రాగునీరు అందించానని అన్నారు. నా అడ్డ పాలకుర్తి గడ్డ నేను మిమ్మల్ని విడిచిపెట్టి వెళ్లే ప్రసక్తే లేదని కార్యకర్తలకు ఏ కష్టకాలం వచ్చిన వెన్నంటి ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ప్రతి సోమ మంగళవారం కార్యకర్తల సమస్యలు వినేందుకు వారి సమస్యలను తీర్చేందుకు తొర్రూర్ లో అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. తులం బంగారం, నాలుగు పెన్షన్, నాలుగు నిరుద్యోగ భృతి, విద్యార్థినిలకు స్కూటీ వంటి పథకాల భ్రమలో పడి మోసపోయిన మిమ్మల్ని చూస్తుంటే ఓ వైపు బాధ కలుగుతుంది, మరోవైపు ఆ మోసపోయిన దాన్ని సరిదిద్దుకునేందుకు నా కొరకు వచ్చిన మిమ్మల్ని చూస్తుంటే మీ ఆదరాభిమానాలు కనిపిస్తుంటే నాకు సంతోషం వేస్తుందని అన్నారు. మన అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను గెలిపించుకుంటే ఎమ్మెల్యే కొచ్చే ఫండ్ తో సమానంగా ఎంపీ అభ్యర్థికి ఫండ్స్ వస్తాయని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మరేపల్లి సుధీర్ కుమార్ కార్యక్రమంలో గాంధీ నాయక్, ఎంపీపీ తూర్పాటి చిన్నా అంజయ్య, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కర్నె నాగజ్యోతి నాగరాజు, పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.









## మంగళ హారతులతో బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మలరెడ్డికి స్వాగతం

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలో పలు కాలనీలలో పాదయాత్ర సందర్భంగా శాంతి గార్డెన్ అపార్ట్మెంట్‌కి విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మలా రెడ్డి ఆధ్వర్యంలో మహిళలందరూ మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ శాలువతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో గుంపు మేస్త్రికి గుణపాఠం చెప్తాం..

- రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం
- రామంతపూర్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్

**నేటి ఫోకస్ న్యూస్, రామంతాపూర్:**

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీలలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఏ గల్లి కెళ్ళినా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు ప్రజలు మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు గంటపదంగా చెబుతున్నారు కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం మతాల పేరుతో చిచ్చు పెట్టే బిజెపి నాయకులకు ఓటు అడిగి నైతిక హక్కు లేదని కెసిఆర్ సారు వలనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు గ్రహించారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గుంపు మేస్త్రి కి గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ సందర్భంగా ఓటర్లందరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, రబ్బాని, సిద్ధిక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# కదిలింది నాచారం గులాబీ సైన్యం

- ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న గులాబీ దండు
- పాదయాత్రకు భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో పాటు నాచారం డివిజన్లో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మద్దతుగా మహా పాదయాత్ర చేపట్టడం జరిగింది పాదయాత్రలో భాగంగా నాచారం చౌరస్తా నుండి బాబా నగర్ గుండా రామ్ రెడ్డి నగర్ నాచారం ఓల్డ్ విలేజ్ అంబేద్కర్ నగర్ భవాని నగర్ సాయి నగర్ రాఘవేంద్ర నగర్ ఇందిరానగర్ శాంతి గార్డెన్స్ వరకు పాదయాత్ర నిర్వహించి ప్రజలను ఓటు అభ్యర్థించడం జరిగింది ఈ పాదయాత్రలో సుమారు రెండువేల మంది టిఆర్ఎస్ పార్టీ సైనికులు పాల్గొనడం జరిగింది పాదయాత్రలో ఎటువైపు చూసిన ప్రజలు అభివాదం చేస్తూ మా ఓటు మీకే అంటూ మద్దతు తెలిపారు ఎమ్మెల్యే పాదయాత్రలో నాచారం డివిజన్లోని ఏ వీధిలోకి వెళ్లిన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు తప్పక కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి ఎలాగైతే హైదరాబాదులో ఎమ్మెల్యేలను గెలిపించారు అలాగే మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని కూడా గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బారసా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజ్గిరిలో వార్ వన్‌సైడ్

- మల్కాజ్‌గిరిలో రాగిడి లక్ష్మారెడ్డిదే విజయం
- గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



మల్కాజ్గిరి లో వార్ వన్ సైడ్ ఉంటుందని మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం సాధిస్తారని గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నాచారం డివిజన్ లో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా నాచారంలోని పలు కాలనీలలో ప్రచారము నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ మల్కాజ్గిరి అభివృద్ధి కావాలంటే రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులకు మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఓటు లేదని ఓటు లేని వారు ప్రజలను ఎలా ఓటు అడుగుతారని ఆయన ఎద్దేవా చేశారు అదేవిధంగా గత 25 సంవత్సరాలు నుండి స్థానికంగా ఉంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి ఒక ప్రజాసేవకుడిలా ప్రజల మనలను పొందిన వ్యక్తిగా మనకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డి అలాంటి వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కు పంపి మన మల్కాజ్గిరి ని అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు అనంతరం ప్రజలందరినీ ఓట్ల అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోగుల వెంకట రమణ పటేల్ , కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్యపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం..

- బి.సి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 10:** నిన్న ఆంధ్రప్రదేశ్ శ్రీకాళహస్తి లో బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పై కొంతమంది టి.డి.పి నాయకులు రాయితో చేసిన దాడిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మిర్యాలగూడలో బి.సి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బి.సి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం గత 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు ఆర్. కృష్ణయ్య, అర్. కృష్ణయ్య పోరాటాన్ని చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్. కృష్ణయ్యని రాజ్యసభ సభ్యులుగా నియమించడం జరిగింది. ఆర్. కృష్ణయ్య రాజ్య సభకి వెళ్లడాన్ని ఓర్చుకోలేని టి.డి.పి నాయకులు ఆయన నిన్న ప్రచారంలో ఉండగా కొంతమంది టి.డి.పి నాయకులు ఆయనపై రాయితో దాడి చేయడం జరిగింది. చంద్రబాబు నాయుడు బి.సి వ్యతిరేకి కాబట్టే గతంలో ఆర్. కృష్ణయ్య రాజ్య సభని వ్యతిరేకించడం జరిగింది. అంతే కాకుండా బి.సి లను అడుగడుగునా వ్యతిరేకించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు, చంద్రబాబు నాయుడు ఓటమి జీర్ణించుకోలేక రాళ్ల దాడులు చేయిస్తున్నారని ఆయన అన్నారు. ఆర్. కృష్ణయ్య పై ఎవరైతే దాడి చేశారో వారిని తక్షణమే గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తూ శునకానందం పొందుతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి రాళ్ళ దాడులను తక్షణమే ఆపకపోతే బి.సి లందరూ తిరగబడి చంద్రబాబు నాయుడు పై చెప్పులు దాడులు కూడా చేస్తానికి వెనకకు పోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీను, రాయించు నరసింహా, చిలకల మురళి యాదవ్, నరేష్, గంగాధర్, శైలేందర్ పాల్గొన్నారు.





# వరంగల్ పార్లమెంట్ ఎన్నికలో గెలుద్దాం!

- రాహుల్ గాంధీ బహుమతిగా ఇద్దాం!
- రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం..దేశ భవిష్యత్తును మార్చుకుందాం!





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మే 10:** మండలం కేంద్రంలోని ఉపాధి హామీ పనిచేస్తున్న మాటేడు గ్రామ వాసుల దగ్గరికి వెళ్లి ఇండియా కూటమి బలపర్చిన వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావంతురాలు బడుగు బలహీన వర్గాల గొంతుకగా పార్లమెంట్లో తన వాణిని వినిపించే డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా మాటేడు గ్రామ కాంగ్రెస్ శ్రేణులు ఓటర్ మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి నడిగడ్డ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు నలమాస మహేష్ ,ఉపాధ్యక్షుడు బొల్లం రాములు, పార్టి సీనియర్ నాయకులు లేగల నరసింహారెడ్డి, కలువకోలను సురేందర్ రాజు, తాళ్ల మల్లయ్య పుష్ప నాదం, ప్రవీణ్ రెడ్డి, దినేష్ రాజు, నర్సిహ్మారెడ్డి,ఎల్లయ్య, మాజీ సర్పంచ్ వల్లపు శోభా యాకయ్య, వార్డు సభ్యులు మహంకాళి అశోక్ , సునీల్, రమేష్ ,విజయ ప్రశాంత్, పద్మ సత్తయ్య, యూత్ నాయకులు వినయ్, సోషల్ మీడియా నాయకులు అశోక్ క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.



## జోరుగా సాగుతున్న ఎం.పీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి ప్రచారం

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 10:** మిర్యాలగూడలోని స్థానిక 23, 39వ వార్డ్ అశోక్ నగర్ మరియు సంతోష నగర్ లోని మసీదుల వద్ద నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌ,, శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేసిన జిల్లా మైనారిటీ అధ్యక్షులు యమ్.ఏ. సలీం. ముస్లిం సోదరులకు ప్రతిఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు అందజేసి ఇ.వి.యమ్ మిషన్ లోని మూడో నెంబర్ లోని హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి ప్రజా బంధువు గౌ,, శ్రీ కుందూరు జానారెడ్డి కుమారులు కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యన్.యస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్ మరియు మైనారిటీ మండల అధ్యక్షులు గౌస్, కాంగ్రెస్ నాయకులు రఫీ, మొజ్, ఫెరోజ్, జుబైర్, గాలిబ్, రౌఫ్, మరియు వార్డ్ యువత పాల్గొన్నారు.



## కడియం కావ్య గెలుపు కోరుతూ.. 11వ వార్డులో ఇంటింటా ప్రచారం

- మాజీ వార్డు మెంబెర్ జంజిరాల మనోహర్ శ్రావణి



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మే 10:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తొర్రూర్ మున్సిపాలిటీ పదకొండవ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ వార్డు మెంబెర్ జంజిరాల మనోహర్-శ్రావణి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాంధీ కుటుంబం అంటేనే దేశం కొరకు త్యాగం చేసిన త్యాగాల కుటుంబ మని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అధికారాన్ని త్యజించిన దేవత సోనియమ్మ అని కొనియాడారు. కడియం కావ్యం గెలిపించుకుంటే మన అభివృద్ధి మన సంక్షేమం మరింత రెట్టింపు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయ కులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## యమ్.పి అభ్యర్థికి గొంగడి, గొర్రెను బహుకరించిన డివిజన్ యాదవ సంఘం నాయకులు

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 10:** మిర్యాలగూడ పట్టణంలో హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుండి రౌండ్ వరకు జరిగిన ర్యాలీలో, గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మరియు నల్గొండ జిల్లా బి.జె.పి నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో, మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షుడు మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జవాజి సత్యనారాయణ, పొదిల లింగ రాజు ఇతర నాయకులు పాల్గొనీ రాజాసింగ్ మరియు సైదిరెడ్డికి గొంగడితో సన్మానం చేసి గొర్రె పిల్లను బహుకరించారు.

## గద్దల మైసమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందించిన తోటకూర శ్రీనివాస్

**పెద్ద వంగర(నేటి ఫోకస్ న్యూస్)మే 10:** మండల కేంద్రం లోని అవుతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు గద్దల పద్మ అత్తగారైన గద్దల మైసమ్మ (80) లు మరణించగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం రెండు వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...మండలంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ఆర్థిక సహాయాన్ని అందించి మనసున్న గొప్ప నాయకుడిగా ప్రజల మన్ననలను పొందుతున్న తోటకూరి శ్రీనివాస్ శుక్రవారం మా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినందుకు వారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి ప్రభాకర్, సోమయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల స్వామి, సుధాకర్, చింతా భాస్కర్, పాల బిందెల సంపత్, సత్తయ్య, గోపాల్, హరీష్, భాను, చాట్ల లక్ష్మీనారాయణ గాదె రాజు రోహిత్ వెంకటేష్, ఆలేటి మధు, గద్దల సోమ ఎల్లయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షురాలు ఎండి సమీనా, గద్దల సులోచన, గాదెరాజు మల్లమ్మ, మంకాల అనిల్, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కార్యక్రమాలు

◆ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి

**మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)మే 10:**

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కార్యక్రమంలో అందుబాటులో ఉన్న 12 ఆరోగ్య సేవలను వైద్యాధికారులు, పల్లె దవఖాన వైద్యాధికారులు ఎంఎల్‌హెచ్‌పి లు తప్పనిసరిగా సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి పేర్కొన్నారు. ఐడిఓసి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యాధికారులు ఎం ఎల్ హెచ్ పిల కు నిర్వహించిన అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కార్యక్రమంలో గర్భిణీ ప్రసవసేవలు, నవజాత శిశువు శిశు ఆరోగ్య సేవలు, బాల్య కిషోరా శిశు ఆరోగ్య సేవలు, కుటుంబ నియంత్రణ గర్భ నిరోధక పునరుత్పత్తి ఆరోగ్య సేవలు, సంక్రమిత వ్యాధుల నిర్వహణ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, సాధారణ సంక్రమిత వ్యాధుల నిర్వహణ మరియు సాధారణ రుగ్మతలకు అవుట్ పేషంట్ సేవలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, నివారణ, నియంత్రణ నిర్వహణ, ఉపశమన వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, సాధారణ కంటి ఈఎన్టీ సేవలు, సాధారణ నోటి ఆరోగ్య సంరక్షణ, అత్యవసర సేవలు మానసిక ఆరోగ్య సమస్యల స్క్రీనింగ్ నిర్వహణ వంటి 12 రకాల ఆరోగ్య సేవలను విధిగా అందించాలని ఆమె పేర్కొన్నారు. ఈ అవగాహన శిక్షణలో భాగంగా నోటి ఆరోగ్య సంరక్షణపై డాక్టర్ వసుమతి, కంటి సమస్యలపై డాక్టర్ ఫ్లొరెన్స్, మానసిక ఆరోగ్య సమస్యల స్క్రీనింగ్ నిర్వహణపై డాక్టర్ రాధిక, ఉపశమన వృద్ధుల ఆరోగ్య సంరక్షణ పై డాక్టర్ అనిత, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, నివారణ, నియంత్రణ పై డాక్టర్ నాగేశ్వర్ రావు, ఈఎన్టీ సేవలుపై డాక్టర్ రాజేశ్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంబరీష, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ విజయ్ కుమార్ మాస్ మీడియా అధికారి ప్రసాద్, సి హెచ్ ఓ కృష్ణార్జున రావు ఆరోగ్య విద్యా బోధకులు మహేందర్ రెడ్డి, కెవి రాజు, పురుషోత్తం, గీత, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, డిపిఎమ్ఓ రవీందర్రావు, డిపిఓ రుక్మొద్దీన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,పల్లె దావకాన వైద్యాధికారులు ఎంఎల్‌హెచ్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.





# మాదిగల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికే!

◆ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాదిగ ప్రతినిధులు


**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికే నని కాంగ్రెస్ పార్టీ మాదిగ ప్రతినిధులు అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి అధికార ప్రతినిధి ఎడెల్లి విగ్నేష్, మాదిగ దండోరా ఉద్యమ నేత కోళ్ల వెంకటేష్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొంకి వెంకటేష్, విజయ్, రాము, రవి, బాలరాజు, మెంటేపల్లి రాములు, కురుమూర్తిలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు కులాల మధ్య చిచ్చు పెట్టి మాదిగలను విభజించడంతో పాటు రాజకీయాలు చేస్తూ ఓట్లు దండుకోవడం తగదని హితవు పలికారు. మల్లు రవి గెలుపే లక్ష్యంగా తాము నాగర్ కర్నూల్ సెగ్మెంట్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని మాదిగ జాతికి విజ్ఞప్తి చేశారు.

# నిర్లక్ష్యం నీడన కలం యోధులు

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మే 10:**

జిల్లాలో మండలాల్లో కలం యోధులు పలు రాజకీయ పార్టీల నాయకుల నిర్లక్ష్యం బారినపడి సతమతమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశాయి. కోడ్ అమలైన నాటి నాటి నుండి నేటి వరకు వారు ఎక్కడ ప్రచారం ఉంటే అక్కడ న్యూస్ కవరేజ్ చేసుకోవడానికి ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తమ సొంత డబ్బులతో పెట్రోల్ పోసుకొని ద్విచక్ర వాహనాల్లో వెళ్లి న్యూస్ కవర్ చేసుకొని వాళ్లకి మంచి పేరు తీసుకొస్తున్న కూడా కొన్ని రాజకీయ పార్టీల నాయకులు ఇంతవరకు ఎటువంటి సహాయం గాని మీ పరిస్థితి ఏమిటి, మీ పత్రికా యాజమాన్యాల పరిస్థితి వారి ఆర్థిక అవసరాలు ఏమిటని అడగడం గానీ వారికి అవసరమే లేదు. ఇప్పటికైనా ఈరు పార్టీల నాయకులు మండలంలో ఎవరు వార్తలు కవర్ చేస్తున్నారు ఎవరు ప్రోగ్రామ్ అటెండ్ అవుతున్నారు ఉదయం ఎవరి పేపర్లో న్యూస్ వస్తున్నాయి అనే విషయాలను పరిశీలించి సామాన్య విలేకరులను గుర్తించాలని,వారిని పెరుగుతున్న ఖర్చుల భారీ నుండి ఉపశమనం కల్పించాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలేకరులకు పై ఆఫీస్ నుండి ఆడ్ ల ఒత్తిళ్లు, నెల నెల 500 నుంచి 2000 రూపాయల వరకు పేపర్ యజమానులకు చెల్లించాలని విలేకరులపై ఒత్తిడి జరుగుతుంది. అయినా విలేకరులకు తగిన గుర్తింపు లేక ఆర్థిక అవసరాలను సమకూర్చుకోలేక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. రాజకీయ పార్టీలు వారు చేస్తున్న ప్రచారాలను రాస్తు ప్రజల్లోకి తీసుకెళ్తున్న కథనాల మీద శ్రద్ధ తప్పు విలేకరుల మీద శ్రద్ధ లేకుండా పోయింది.





# క్యూఆర్ కోడ్‌తో ఓపి రిజిస్ట్రేషన్

– సూపరింటెండెంట్ అదనపు డియంఈ డాక్టర్ శ్రీనివాస్‌రావు

**మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)మే 10**

ఓపి రిజిస్ట్రేషన్ సేవల కోసం వరుసలో నిలబడే అవసరం లేకుండా క్యూ ఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో సేవలు పొందాలని సూపరింటెండెంట్, అదనపు డీయంఈ. డాక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ హాస్పిటల్లో క్యూఆర్ కోడ్ తో ఓపి సేవల రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఇప్పటివరకు వరుసలో నిలబడి ఓపి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు కంప్యూటర్లో వివరాలను నమోదు చేసుకొని ఓపి స్లిప్ ఇవ్వడానికి కొంత సమయం పట్టేది అన్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ వద్ద చరవాణితో స్కాన్ చేసిన తరువాత రిజిస్ట్రేషన్ లో టోకెన్ సంఖ్య వస్తుందని దీన్ని రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద చెబితే వెంటనే ఓపి స్లిప్ అందజేస్తారని తెలిపారు. తద్వారా సమయం ఆదా అవుతుందని వరుసలో నిలబడే అవసరం ఉండదని ఆయన తెలిపారు. చరవాణిలో అభా యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని క్యూఆర్ కోడ్ ను ఫోన్ కెమెరా లేదా అభా యాప్ లో స్కాన్ చేయాలి మీ సమాచారాన్ని నమోదు చేసి షేర్ చేయాలి ఇది రిజిస్ట్రేషన్ కౌంటర్ కు చేరగానే టోకెన్ నెంబర్ వస్తుంది మీ టోకెన్ నెంబర్ ప్రకారం రిజిస్ట్రేషన్ కౌంటర్లో ఓపి స్లిప్పు లేదా కార్డును సులభంగా పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి . జగదీశ్వర్ సీఎస్ ఆర్ ఎమ్ ఓ, డాక్టర్లు, స్టాఫ్ నర్స్, ఆఫీసు సూపరింటెండెంట్ రవి కిషోర్ , రామాంజనేయులు, రాజేంద్ర ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సునీల్, బిక్షపతి, వెంకటేశ్వర్లు, సపోర్ట్ ఇంజనీర్ ఈహెచ్ఎంఐఎస్ పల్లకొండ శ్రీకాంత్, డాటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాస్, కావ్య అరుణ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పేదల కడుపు నింపేందుకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్!

– కాంగ్రెస్ పెద్దమందడి మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్‌రెడ్డి

**పెద్దమందడి ఫోకస్ న్యూస్:**

పేదల కడుపు నింపేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీరాయిపల్లిలో ఉపాధి హా మీ పథకంలో పనిచేస్తున్న కూలీలను కలి సి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా మల్లు రవిని బంపర్ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని, మల్లు రవి గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతాడని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఆయన వెంట ఎంపీపీ రాఘ ప్రసాద్, సాయి చరణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకట స్వామి, వెల్టూర్ శ్రీనివాస్ రెడ్డి, మంగం పల్లి తుడి ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు, రాధాకృష్ణ, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -రేవల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం చేసిన చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పేదల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రేవల్లి మండలంలోని కేశంపేట, చెన్నారం, చీర్కపల్లి, గొల్లపల్లి, తలుపునూరు, శానాయిపల్లి, గౌరీ దేవి పల్లి, బండరావి పాకుల, నాగపూర్, కొంకలపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ మేరకు మొదట కేశంపేటలో వేణుగోపాల స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ఎన్నిక కావాలంటే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేసినందుకే ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు అమలు చేశామని ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మరో గ్యారంటీతోపాటు ఇతర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, గోపాల్పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్రాతి గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి, ఐ. సత్య రెడ్డి, బి. కృష్ణ, రాగి వేణు, కోళ్ల వెంకటేష్, మెంటేపల్లి రాములు, చెన్న రాములు, పెంటన్న యాదవ్, నాయకులు జానకిరామ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘు యాదవ్, రేవల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఎంపీటీసీ అంజనమ్మ కిసాన్ సెల్ అధ్యక్షులు చిన్నారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, వనపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగిఅక్షయ్ కుమార్, నరసింహ దిలీప్ రాము రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం: చిన్నమ్మ థామస్




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీబాయి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు లు పిలుపునిచ్చారు. శుక్రవారం రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం, అంబేద్కర్ చౌక్, కూరగాయల మార్కెట్, లేబర్ అడ్డ, బసవన్న గడ్డ మసీదు, న్యూ బస్టాండ్, మర్రికుంట , బాలుర కళాశాల క్రీడా మైదానం వివిధ ప్రాంతాల యందు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. న్యూ బస్టాండ్ దగ్గర ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ బాయ్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, వనపర్తి బస్ డిపో మేనేజర్ వేణుగోపాల్ ,సఖి కేంద్రం నిర్వాహకులు కవిత పాల్గొని ప్రయాణికులకు బాల్య వివాహం చేయడం ద్వారా కలిగే నష్టాలు అలాగే చట్టపరంగా విధించే శిక్షల గురించి అవగాహన కల్పించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల చేత బాల్యవివాహాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించారు .జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి వారి సిబ్బందితో కలిసి బాల్య వివాహ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సిబ్బంది కల్పన, కొమ్మ చంద్రశేఖర్, తోట కన్నన్ కుమార్, రాజశేఖర్, హరికృష్ణ, రజనీకాంత్,రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది శ్రీలక్ష్మి, అరుణ, జ్యోతి, మింత రోజ్ పాల్గొన్నారు.






## వల్లబ్ నగర్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని 23వ, వార్డు వల్లబ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానంపేట నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల బ్రోచర్ ను ఓటర్లకు అందజేశారు. పార్టీ అధిష్టానం బలపరిచిన అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నందిమల్ల రాముడు మైనారిటీ అధ్యక్షులు ఎంఏ. మోబిన్, రెడ్డిబీడి గోవర్ధన్ రెడ్డి, జానంపేట లీలావతి, ముద్దంగుల శేఖర్, ఎంట్ల ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం

### - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** భారత దేశంలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు కొన్నిచోట్ల అసెంబ్లీ బై పోల్ పూర్తి అయ్యే వరకు మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్స్ ను నిషేధిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారి చేసినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ విడతలో తెలంగాణ రాష్ట్రంలో మే, 13న 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి బైపోల్ నిర్వహించడం జరుగుతుందని మిగిలిన మరో మూడు విడతల ఎన్నికలు జూన్ 1 సాయంత్రం 6.00 గంటలకు ముగుస్తుందని అందువల్ల జూన్1 సాయంత్రం 6.30 గంటల వరకు అన్ని మీడియా వ్యవస్థలు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్స్ ను నిషేదించినట్లు ఆయన తెలిపారు. 48 గంటల నుండి అనగా మే, 11 సాయంత్రం 6 గంటల నుండి ఆర్.పి యాక్ట్ 1951 ప్రకారం ఒపినియన్ పోల్ పై కూడా నిషేధం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తూ.చ.తప్పకుండా పాటించాలని తెలియజేశారు.